పాపం పసివాడు ఓటీటీ రివ్యూ - ఆహా లో స్ట్రీమింగ్

ఇండియన్ ఐడోల్ విన్నర్ గా, సింగర్ గా బాగా పరిచయం అయిన, శ్రీ రామ చంద్ర హీరో గా యాక్ట్ చేసిన, ఐదు ఎపిసోడ్లు గా, ఆహా ఓటీటీ ప్లాట్ఫామ్ లో స్ట్రీమింగ్ అవుతోంది.

ఇప్పుడు ఉన్న యూత్ ప్రేక్షకుల్ని దృష్టిలో పెట్టుకుని, ముగ్గురు హీరోయిన్స్ ని, హీరో తో ట్రావెల్ చేయిస్తు సాగిన ఒకపాటి లేజినెస్ ఆటిట్యూడ్ తో సాగిన కథ.

ఈ జనరేషన్ యూత్ లో క్లారిటీ మిస్సయిన యువకుడు క్రాంతి (శ్రీ రామ చంద్ర), తన ఫస్ట్ లవర్ డింపీ (గాయత్రి చాగంటి) తో బ్రేకప్ తర్వాత, విచిత్రమైన సిట్యుయేషన్ లో, బార్లో పరిచయం ఐన, చారు (రాశి సింగ్) తో చారు ఫ్లాట్ లో తనతో ఒక రాత్రి బాగా దగ్గరై తనతో గడిపి, అదే అపార్ట్మెంట్ కాంప్లెక్స్ లో చారు ఫ్లాట్ మర్చిపోయి, డెన్సరేట్ గా తిరుగుతుంటాడు.

ఈ పరిస్థితుల్లో, క్రాంతి పేరెంట్స్ అనూష (శ్రీ విద్య మహర్షి) తో క్రాంతి కీ, పెళ్ళి ఫిక్స్ చేస్తారు.

అనూష తో ఎంగేజ్మెంట్ చేసుకున్న క్రాంతి, చారు తో మళ్ళా లవ్ ట్రాక్ నడపడం, ఈ లోపు,

వీడిపోయిన డింపీ తిరిగి క్రాంతి లైఫ్ లోకి రావడం, లాంటి టర్నింగ్స్ తో దర్శకుడు – లలిత్ కుమార్ సిట్యుయేషనల్ కామెడీ ని కొంత వరకు పండించడానికి ట్రై చేశాడు.

మధ్యలో, కమెడియన్ వేణు చిలక జోస్యం చెప్పే పాత్ర లో, చక్కని ఈజ్ తో మెప్పించాడు.

చివరకి, క్రాంతి, అనూష, చారుల్లో ఎవర్ని పెళ్ళి చేసుకుంటాడు? బ్రేక్ అప్ తర్వాత తిరిగొచ్చిన డింపీ పొజిషన్ ఏంటి? ముప్పైయేళ్ళు దాటినా పెళ్ళి కాని, క్రాంతి లైఫ్ ఏ మలుపులు తిరిగిందో తెలుసుకోవాలంటే, ఆహా లో స్ట్రీమింగ్ అవుతున్న పాపం పసివాడు చూడాలి.

దర్శకుడు ఈ కథ లో, తనే కొంత కన్ఫ్యూజ్ అయినట్లు, లాగ్ లోకి స్క్రిప్ట్ ని పట్టుకెళ్లాడు.

జోస్ జిమ్మీ మ్యూజిక్, గోకుల్ భారతి ఫోటోగ్రఫీ వాళ్ళ వాళ్ళ పరిధి లో ఓకే అనిపించారు.

దర్శకుడు ఎంత యూత్ ని టార్గెట్ చేసిన, కొన్ని బోల్డ్ డైలాగ్స్ అవాయిడ్ చేయాల్సింది.

పెద్ద గా ఎక్సపెక్టషన్స్ లేకుండా, టైం పాస్ కోసం చూసే ఓటీ టీ సిరీస్ – ఆహా నా పెళ్ళంట. – ఆహా లో అవైలబుల్ గా ఉంది. - **సత్య కేశరాజు**

ఘనంగా మహాత్మా గాంధీ.. లాల్ బహదూర్ శాస్త్రి.. వేడుకలు

మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ

పెద్దపల్లి జిల్లా: అక్టోబర్. 2 (వాయిస్ టుడే) గోదావరిఖని: భారత జాతిపిత మహాత్మా గాంధీ మరియు "జై జవాన్ జై కిసాన్ " అని నినదించిన స్వతంత్ర సమర యోధుడు భారత మాజీ ప్రధాన మంత్రి భారత రత్న అవార్డు గ్రహీత లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ని పురస్కరించుకొని ఈరోజు స్థానిక శివాజీ నగర్ లో వారి చిత్రపటాలకు పూలమాలవేసి వారి జయంతి వేడుకలను నిర్వహించారు వారికి ఘనంగా నివాళులు అర్పించిన, రామగుండం మాజీ శాసన సభ్యులు మాజీ తెలంగాణ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, మాట్లాడుతూ.. మహనీయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో సాగి కిషన్ రావు, అడ్లూరి రవి, బిక్షపతి, పిడుగు కృష్ణ, మాడ నారాయణ రెడ్డి, పవన్, అందె రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్

వాయిస్ టుడే (నర్సంపేట): జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతిని పురస్కరించుకుని నర్సంపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ పటేల్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అహింస మార్గంలోనే భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించిన మహోన్నత వ్యక్తి మహాత్మ గాంధీ అని, ప్రపంచ దేశాల్లోనేటికీ కీర్తించబడుతున్న వ్యక్తి బాపూజీ అని అలాంటి వ్యక్తి ఆశయాలను సాధించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండం రామానంద్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కెళ్లపెల్లి రవీందర్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ మసూద్ తదితరులు పాల్గొన్నారు

మహాత్ముడి బాటలో నడుద్దాం..!

జెడ్పిటిసి కందుల సంధ్యారాణి..

పెద్దపల్లి జిల్లా: అక్టోబర్ 2 (వాయిస్ టుడే) గోదావరిఖని.: గాంధీజయంతిని పురస్కరించి గోధావరిఖని ప్రధాన చౌరస్తాలోని మహాత్మ గాంధీ విగ్రహానికి కందుల సంధ్యారాణి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... మహాత్ముడి ఆశయాలని స్ఫూర్తిగా తీసుకొని మనమంతా వారి బాటలో నడుద్దామని పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర పొరాటంలో గాంధీజీ పాత్ర మరువలేనిది అన్నారు. శాంతీ,సహనం,ఆహింసా,సత్యం అనే మార్గాలని అనుసరిస్తూ ఎంతటి కష్టతరమైన పొరాటాల్లోనైనా విజయం సాధించవచ్చు అని నిరూపించిన మహనీయుడు మహాత్మ గాంధీ అన్నారు. స్వాతంత్రం కోసం గాందీజీ తన జీవితాంతం బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పొరాటం చేసిన వ్యక్తి అని,అందుకే వారి జీవితం మనందరికి స్ఫూర్తిదాయకం అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటుగా,విజయ, గంగయ్య, నవీన్, నగేష్, బాలు, షంషీర్, సద్దాం, హర్ష, శ్రీను, పాష, హరీష్, శ్రావణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

బి అర్ ఎస్ పార్టీ లో చేరిన భీమారం గ్రామ రజక కులస్థులు

వాయిస్ టుడే వర్ధన్నపేట : గ్రేటర్ వరంగల్ 55 డివిజన్ పరిధిలోని భీమారం గ్రామానికీ చెందిన సుమారు 50 మంధి రజకులు మరియు ఇతరులు ఈరోజు హన్మకొండ లోని ప్రశాంత్ నగర్ లోనీ ఎమ్మెల్యే నివాసంలో 55 వ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి రజిత వెంకటేశ్వర్లు అద్వర్యంలో బి అర్ ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో బి అర్ ఎస్ పార్టీ లో చేరడం జరిగింది.. వీరందరికీ ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.. పార్టీలో చేరిన వారిలో మాదారపు సదానందం, గట్టికొప్పుల నవీన్, మాదారపు వెంకట్రాములు, లక్ష్మి, రమ, సురేష్, లత, చందనగిరి రోహిత్, పున్నం కోమల, మహేష్, శ్రీహర్ష, సురేష్, పాలడుగుల స్వామి, సుజాత, హరీష్, సుష్మిత, పున్నం బాబు, రజిత, రష్మిత, శివ, కేసరాజు శ్రీను, హారిక, మౌనిక, అనసూర్య తదితరులు పార్టీలో చేరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో దివిజన్ అధ్యక్షులు అటికం రవీందర్, గ్రామ అధ్యక్షులు రాయికంటి సురేష్ కుమార్, రాయికంటి సుదాకర్, దివిజన్ మహిళా అధ్యక్షులురాలు గడ్డం భాగ్యలక్ష్మి, భగత్, లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ నిర్మాణం కొరకు భూదానం చేసిన గ్రామ సర్పంచ్ పార్వతమ్మ

వాయిస్ టుడే(నర్సంపేట): వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గుంటూరు పల్లె గ్రామపంచాయతీ నిర్మాణం కోసం రెండు గుంటల భూమిని భూదానం చేసిన గుంటుపల్లి గ్రామ సర్పంచ్ కర్నాటి పార్వతమ్మ బూసి రెడ్డి . ఈ సందర్భంగా సర్పంచ్ కర్నాటి పార్వతమ్మ మాట్లాడుతూ ఈ భూదానం మా యొక్క పెద్దలు కర్నాటి పెద్దిచ్చి రెడ్డి సీతారావమ్మ గార్ల జ్ఞాపకార్థం గ్రామపంచాయతీ నిర్మాణానికి దానంగా ఇవ్వటం జరిగిందని తెలుపుతూ ఇట్టి ఒప్పంద పత్రంను గ్రామ ప్రజలు మరియు వార్డు మెంబర్ల సమక్షంలో ఇవ్వడం జరిగింది

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ..

వర్ధన్నపేట (వాయిస్ టుడే): వరంగల్ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పుల్ల సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 154వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జక్కి శ్రీకాంత్ హాజరై మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది అనంతరం జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళుతుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం మహాత్మా %యి%గాంధీని విస్మరించి గాడ్సేను దేశభక్తుడు అనడం అవమానకరమని అన్నారు గాంధీ కలలు కన్నా స్వరాజ్యం రావాలంటే మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం నియంత పాలనకు చిమర గీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు ఈనెల మూడవ తేదీన వర్ధన్నపేట మండలంలో నిర్వహించే నిరసన సభకు గాంధేవాదులు జాతీయవాదులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని చేయాలని అన్నారు..

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య, వర్ధన్నపేట ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, మండల నాయకులు అడ్వకేట్ బర్ల సహదేవ్, కొంగ సాంబమూర్తి, నల్లబేల్లి గ్రామ్ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్, తాటికాయల రాములు, బిర్రు చంద్రయ్య, దుప్పెల్లి ఏలియా, మైదం యాకయ్య, ఏక దర్శనం, ఇల్లంద గ్రామ యువజన నాయకులు మైదం రంజిత్, సురేష్ మహేష్ మహేందర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

జగిత్యాల లో పర్యటించనున్న కేటీఆర్

జగిత్యాల జిల్లా బ్యూరో (అక్టోబర్ 02,23)వాయిస్ టుడే:: మంగళవారం జగిత్యాల జిల్లాలో వివిధ అభివృద్ధి పనులను మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు.నూకపల్లి లో జగిత్యాల పట్టణ నిరుపేదల కోసం నిర్మించిన 4520 డబుల్ బెడ్ రూమ్ ల్లో మొదటి విడత లో 3722 డబుల్ బెడ్ రూమ్ ల ను లబ్ధిదారుల కు మంత్రి కేటీఆర్ అందించనున్నారు.జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎస్పీ కార్యాలయము, సమీకృత వెజ్ –నాన్ వెజ్ మార్కెట్ల ను మంత్రి కేటీఆర్ ప్రారంభించానున్నారు.

గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలి

మునగాల అక్టోబర్ 2 (వాయిస్ టుడే): సంక్షేమ పథకాలు గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేయాలని మునగాల మండలం పరిధిలోని రేపాల సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి బ్రహ్మరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తుమ్మ సతీష్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి దళిత బందు బీసీలకు లక్ష రూపాయలు మైనార్టీలకు లక్ష రూపాయలు ఇచ్చే సంక్షేమ పథకాలు లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేపాల గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామ సెక్రెటరీ ఇంటింటికి సర్వే చేయకుండా గ్రామపంచాయతీ గుమస్తాలు పెట్టి చేతులు దులిపేసుకున్నాడు గ్రామపంచాయతీ వార్డు నెంబర్స్ కి తెలియకుండా లబ్ధిదారులను ఎంపిక చేయటం సరైన పద్ధతి కాదని అన్నారు. అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చేయాలని ప్రభుత్వా కోరారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గోగిరెడ్డి వెంకట్ రెడ్డి,9వ వార్డు మెంబర్ సోంపంగు అక్కమ్మ, గంట వెంకన్న,గండు రామస్వామి,ఎర్ర ముత్తయ్య, రావులపెంట వెంకయ్య, మాతంగి తిరపయ్య,ఎర్ర రవి, తదితరులు పాల్గొన్నారు.

8వ రోజుకు చేరిన ఆశ వర్కర్ల సమ్మె

మునగాల అక్టోబర్ 02 (వాయిస్ టుడే): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు చేస్తున్న ఆశా వర్కర్ల సమ్మె 8వ రోజు చేరడంతో వినూత్నంగా మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలిపారు. ఈ సమ్మె కార్యక్రమంలో భాగంగా ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు అనిత మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణ జరగాలని, ఆశా వర్కర్లతో ఈ తెలంగాణ ప్రభుత్వం కరోనా సమయంలో వ్యక్తి చాకిరీ చేయించుకుందని, ఇప్పుడు చా వర్కర్ల సమస్యలు పరిష్కరించడానికి మొండి గా వ్యవహరిస్తుందని, వెంటనే మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. ఈ సమ్మెలో మండలంలోని అందరూ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఇండియన్ క్రికెటర్ గొంగడి త్రిషని కలిసిన భద్రాచలం సిటీస్టైల్ జిమ్ కోచ్

భద్రాచలం, అక్టోబర్ 02 (వాయిస్ టు డే): ఇండియన్ క్రికెటర్, తెలంగాణ మహిళల క్రికెట్ జట్టులో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న గొంగడి త్రిషని భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ గొంగడి వెంకటరామిరెడ్డి కలిశారు. సోమవారం సికింద్రాబాద్ లోని ఈస్ట్ మారేడుమిల్లిలో భద్రాచలం కు చెందిన త్రిష ను కలవడం చాలా సంతోషకరమని వెంకట రామిరెడ్డి అన్నారు. ఈనెల 19 నుంచి రాయపూర్ లో జరిగే స్టేట్ క్రికెట్ మ్యాచ్ లకు, ప్రస్తుతం ట్రైనింగ్ మ్యాచ్ లు ఈనెల ఐదు నుంచి మధ్యప్రదేశ్ బరోడా లో జరగనున్నట్లు గొంగడి త్రిష తెలిపారని జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి తెలిపారు. ఈ మ్యాచ్ లో మంచిగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు.

జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులు

వాయిస్ టుడే వరంగల్: జాతిపిత మహాత్మా గాంధీ 154 వ జయంతి సందర్భంగా డివిజన్ 20, కాశిబుగ్గ శివాలయం వద్ద గల గాంధీజీ విగ్రహానికి, డివిజన్ 19 గాంధీనగర్ లోని గాంధీజీ విగ్రహానికి బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ.... దేశ స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారికి ఎదురిచ్చి జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు నడుంబించాలన్నారు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ అగ్రగామిగా నిలిచారు. బాపూజీ ఆదర్శాలు, భావజాలం గతంలో కంటే ఇప్పుడే మరింత అవసరమన్నారు. గాంధీజీ కలల కన్నా గ్రామ స్వరాజ్యం కోసం పాలకులు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుతారి గోపి, పైర్ద ఆనంద్, రత్నం కృష్ణ కిషోర్, మార్టిన్ లూథర్, తాబేటి వెంకట్ గౌడ్, మంతెన అమరీష్, కొమకుల నాగరాజు, కోట సతీష్, పాషా, కొడాలి రవి, మెరుగు ప్రకాష్, గూడూరు కృష్ణ, చిమ్మని శ్రీకాంత్, కుడికాల కిషన్,గార్దాస్ వినీత్, రమేష్, కడారి నవీన్, సిరివెళ్ల భద్రయ్య, సత్యం, ఓదెల నర్సింగం, శెట్టి మోహన్, దుడం వేణుగోపాల్, ధోని ప్రభాకర్ , అమర్ తదితరులు పాల్గొన్నారు.